Regd. No. B/Nb 18 | ఏడ్ప్రతి 40 పైసలు | శుక్రవారం 30-5-75

వేసవికాలంలో
సుఖముగా, మన్నికగా వుండుటకు
"టాన్ టెక్స్"
బనియన్లు డ్రాయర్లు
వాడండి!
— డిస్ట్రిబ్యూటర్లు —
మాడరన్ స్టోర్సు
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోన్ — 421

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 47 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 22

వాసవి ప్రొవిజన్
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు.
మీ యింటి ముంగిటిలో
మీ నెలసరి దిల్లరసామానంతా
ఒకేసారి వచ్చివుంటుంది.
మీ పట్టీ పంపండి
ఒకసారి పలుకరించండి!
ఫోన్ : 917

# అసమ్మతివర్గం ఆటంబాంబు తుస్సుమన్నది!

సమయంవస్తే వెన్నిస్తామనేది ముఠా తత్వానికి ప్రాతిపదిక, ముఖ్యలక్షణం. విప్లవ వాదానికి పూర్తిగా ఇది వ్యతిరేకం. విప్లవవాది సన్నద్ధుడై, తనకు కావల్సిన అనుకూల వాతావరణం కల్పించుకోవడానికి కృషిచేస్తూ, సమయంకోసం నిరీక్షిస్తాడు. ముఠావాదాలకు ప్రాధాన్యం పెరగడంతో మనరాజకీయాలలో విప్లవశక్తి లోపించింది, ప్రతిపక్షాల ప్రాబల్యం పెరుగుతూంది.

సైతం పేపతో మంత్రి రామలింగ రాజు నాయకత్వాన ప్రధాని వద్దకు ఢిల్లీ వెళ్లిన రాయబారం, భూసంస్కరణల చట్టంలో మార్పు కోరడంలో అంతర్యం ఇదే. న్యాయస్థానాలు వీటిని అడ్డగించ

**మా హైదరాబాదు విలేఖరి**

డానికి ఉపయోగించుకోవాలని ప్రయత్నించి విఫలమయారు కొందరు. అందుకని రాజకీయ ఒత్తిళ్ళు తేవాలని ఇప్పుడు తంటాలుపడుతున్నారు. దీనికర్యాత స్థాయి ఆందోళన, ఉద్యమాలు తెస్తామని బెదిరింపులు. అప్పటికి ముఠా స్వరూపం బయట పడుతుంది భూసంస్కరణలవల్ల నష్టపోయే జనం ఎవరోకూడా తెలుస్తుందికూడా.

ఇంతకూ చట్టం శాసనసభల ఆమోదం పొంది రెండు సంవత్సరాలు అయింది. రాజ్యాంగంలో భూసంస్కరణలు తొమ్మిదో షెడ్యూలుక్రింద చేర్చి పార్లమెంటు శాసనం కూడాచేసి చాలారోజులయింది. మరి యీ రైతు పెద్దలు అన్నాళ్లూ ఎందుకని యీ మార్పులు కావాలని ఆందోళన చేయలేదు? అసలు యీశాసనం అమలులోనికి వచ్చేదా అని వారు అన్నాళ్ళూ ధీమాతో వున్నారు. ఏ కాంగ్రెసుకయితే ఇన్నాళ్ళూ తాము చెందేమని చెప్పుకున్నారో దాని వాగ్దానాలు అన్నీ నీటి మూటలనే అనుకున్నారు.

కాని వెంగళరావు మంత్రివర్గం వారి అనుమానం దర్శలు తీసుకోవడం ప్రారంభించేసరికి గుండెల్లో దడ ప్రారంభమయింది. ఆ శాసనాన్ని చేయించిన ముఖ్యమంత్రి పి. వి. ని శంకరగిరి మాన్యాలు పట్టించేస్తే, ఈ ముఖ్యమంత్రిని కూడా చేయాలని యీ రాయబారుల ఉద్దేశం. వీరికి అధికారపక్షంలో వర్గాలు దారుల ప్రోత్సాహం కూడా వున్నదనేది ప్రత్యక్షం. దీనితోడు పూర్వపు రోజు విప్లవ కాంగ్రెసు ముఖ్యమంత్రి సంజీవరెడ్డి నంద్యాలసభ ప్రబోధం ఉన్నదికూడా! భూసంస్కరణలు అంటే పేదరికం వంచకమేనని అన్నాడుకదా. జె. పి. గర్వోపిగా గుర్తించిన మహర్షి ఆయన.

అందుకే ముఖ్యమంత్రి స్పష్టంచేశాడు. భూసంస్కరణల అమలు తప్పక జరుగుతుందని, శాసనం కాంగ్రెసు నిర్దేశించిన సూత్రాలకు అనుగుణ్యమేనని సోమవారాలలో జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో చెప్పి, భూస్వాములతో రాజీపడబోమని, అవరోధాలు కల్పించాలనుకొనేవారికి పరోక్షంగా హెచ్చరించారు.

" " "

కేంద్రమంత్రి రఘురామయ్యకు ఆంధ్ర యూనివర్శిటీ చేసిన డాక్టరు డిగ్రీ ప్రదానం కూడా గాలివీచే దిక్కు తెన్నులు తెలుపుతుంది. సుమారు రెండు దశాబ్దాలుగా పార్లమెంటు జీవితంగల రఘురామయ్య యీ గౌరవానికి ఎన్నోవిధాల అర్హుడైనా ఇప్పుడు జరగడంలో కాసుకు ప్రతినాయకుడుగా ఆయన రూపొందుతున్నాడనేది సూచిస్తుంది.

" " "

మరి చెరుకుపల్లి పోలీసు స్టేషనుపై నక్సలైట్లదాడి దృష్ట్యా దేశవ్యవహారాల మంత్రి బ్రహ్మానందరెడ్డి నక్సలైట్ల విషయంలో ప్రమత్తత వహించవలసినదని మామూలు ధోరణిలో సమంజసమే! అంత మానులనుండి వెడుతూ రాజధానిలో ఒక రోజుండి చెప్పారు యీ విషయం. కాని పోలీసు మంత్రిగా వెంగళరావు నక్సలైట్ల పాతువాలను ఎదుర్కొని ఆ వుద్యమాన్ని అదుపులోనికి తెచ్చినది మనకు తెలిసినదే. మరి ఆయన ముఖ్యమంత్రిగావున్న రోజుల్లో కాసు యీ హెచ్చరికచేస్తే దీనిలో ఏదో పరమార్థం కనపడుతుంది. అందుకే చెరుకుపల్లి సంఘటన ''చెదురుగా జరిగినదే''నని ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

అన్నిటిని కలిపి ఆలోచిస్తే అసమ్మతి వర్గం కొత్త ఊపిరిపోసుకొని పెరగాలని తీవ్రంగా కృషి జరుపుతూంది. భూసంస్కరణలపేరుతోనో మరొకవిధంగానో ముఖ్యమంత్రి వెంగళరావును తడాఖా చూపి, పట్టుపట్టాలనే యోచిస్తున్నది. మరి ముఖ్యమంత్రి యీ సూచనలు తేలికగా తీసుకుంటారో, కిరికిగి పాతపెడతారో చూడాలి. రఘురామయ్య ఆయనను ఎంతవరకు తొక్కుతాడో చూడాలికూడా!

కాసుకి తడాఖా చూపాలనేవుందికాని

— కొరవ 12 వ పేజీలో

మండుటెండల్లో మంచుజల్లులాంటి
మధురానుభూతి కల్గించే మీ బీర్

BURTON'S
EXPORT
Lager
BEER
Brewed from German Hops

SOVEREIGN
Lager
BEER

కోడేస్ వారి మదిరాలయంలో
తయారైన మధుపానీయాలు

పీటర్ స్కాట్ మాల్ట్ విస్కీ (ప్రైడ్ ఆఫ్ ఇండియా)
రెడ్ నైట్ బ్లెండెడ్ మాల్ట్ విస్కీ
సావరిన్ ప్యూర్ బ్రాందీ
హెర్క్యులస్ XXX రమ్
గోల్డన్ సన్ విస్కీ
కాక్టెయిల్ స్పెషల్ క్రిస్టల్ నెం.1 జిన్
ఫైవ్ స్టార్ బ్రాందీ
సావరిన్ విస్కీ

(స్టాకు సిద్ధంగా వుంది)

నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు

అర్జున్ ఏజన్సీస్

17/281, ఓల్డ్ పోస్టాఫీస్ రోడ్డు (లీలామహల్ ప్రక్కన) నెల్లూరు.

# ఉద్యోగుల సమ్మెలు ప్రభుత్వాలు కొని తెచ్చుకునే చిక్కులే!

మనదేశం, మన సమాజం, మన రాజ్య పద్ధతి ఏ త్రోవన పోతున్నదో మహారాష్ట్ర ఉద్యోగుల సమ్మె నిరూపిస్తున్నది. రాష్ట్రాలలో ఉద్యోగుల సమ్మెలు కేంద్ర ప్రభుత్వం కొనితెచ్చుకున్నది.

తనే సిబ్బందికి సర్వత్రా ఒకేరకమైన జీతం, అలవెన్సు వసతులు, ప్రయాణ-విశ్రాంతి సౌకర్యాలు వుండడం న్యాయం. కాని, తన సిబ్బందికి కేంద్రప్రభుత్వం ఒక నమూనా జీతభత్యాలు వగైరాలను

□□ చుండి జగన్నాథం □□

బ్రిటిష్ హయాంలో కంపెనీలు ఆరంభించిన పద్ధతిని మన కేంద్రప్రభుత్వం అనుసరించి, దేశాన్ని ఈ స్థితికి తెచ్చినది. ఇది సవరింపు కాకపోతే రాష్ట్రాలలో ఉద్యోగుల సమ్మెలు ఎక్కడో ఒకచోట రానే రాగలవు. ఏదో ఒక ప్రక్రియనువాడి మహారాష్ట్రంలో సమ్మెను ఆపించవచ్చును. ఇంతకుపూర్వం కేరళలో వచ్చిన సమ్మె, ముఖ్యమంత్రి అచ్యుతమీనన్ చూపిన అపూర్వమైన యుక్తిమార్గాన తత్కాలంగా పరిష్కారమైనది.

కేంద్రప్రభుత్వం చేసిందేమంటారా? రాష్ట్రప్రభుత్వాలవద్ద వుండే సొమ్ము కేంద్రంతనూ చేసి రాష్ట్రాలకిస్తే సొమ్ము. కేంద్రం వద్ద వుండిపోయే సొమ్ము-[illegible] వ్యత దే - వస్తువులపై పన్నులు, ఆదాయంపై పన్నులు వగైరాలు.

ఆ సొమ్మును వినియోగించడానికి

అవకాశించింది. కంపెనీలు మంచి వ్యాపారంచేసి అత్యధికంగా లాభాలు గడిస్తూ తమ సిబ్బందికి గవర్నమెంట్ కొలువులో వచ్చే ఆదాయం కంటె ఎక్కువగా-చాల ఎక్కువగా-జీతభత్య వగైరాలను అమర్చినవి. కంపెనీ కొలువు దొరికిందంటే పొంగిపోయేవారు. ఇప్పటికీ కంపెనీ కొలువు అటువంటిదే. ప్రభుత్వం కంపెనీలు నటిపించేటప్పుడు దీనివలన కలిగిన ఫలితం తెలిసివచ్చింది.

ఆదేవిధంగా, కేంద్రప్రభుత్వం స్కేళ్లు ఎక్కువగావు చేసేకి, కరువుకాలం ఎక్కువయ్యేకి, రాష్ట్రాలలో [illegible] అధికమైనది. [illegible] రాష్ట్ర ఉద్యోగుల సంఘాల సమాఖ్య ఏర్పడి ది. వీరి కేంద్రప్రభుత్వంలో కొలువుచేసేవారి మద్దతు లభ్యమైనది.

పాలకవర్గం గా [illegible] వారికి

దేశాభిమానం, సేవానురక్తి లేనప్పుడు 'కొలువుగాళ్లంమనదేమిటండీ' అని కేంద్ర-రాష్ట్ర ఉద్యోగులంటున్నారు. తమకు లోగా యిచ్చిన డి. ఎ. బాలదం కేంద్రం ఉద్యోగులు, తమ జీతాలే కేంద్రం నమూనాను ఇంకా సమీపించలేదని రాష్ట్ర ఉద్యోగులు గొడవచేస్తూనేవుంటారు.

భీమా, స్టేట్‌బ్యాంక్, రైల్వే, పోస్టల్ కొలువులకు పుష్కలంగా దొరకగా, వారే సమ్మెలు చేస్తూవుంటే, రాష్ట్ర ఉద్యోగులు ఊరుకుంటారా? ఆ బావతు కడపటి గ్రేడ్ జీతం, ఈ బావతు ఎల్. డి. సి.-యు. డి. సి. లకు సైతం దక్కడంలేదు.

ఇది కృత్రిమమైన కటకం. దేశేతులా

—తరువాయి 8 వ పేజీలో

# ఉన్నమాట—

## గుజరాత్ ఎన్నికలు- ప్రధాని సభల్లో గలభాలు, జనాకర్షణ ఏమి సూచిస్తాయి?

ఫలితాలు ఎట్లావుంటాయో ఏమోగాని, గుజరాత్ ఎన్నికల ప్రచారము, వాతావరణము తీవ్రంగా వున్నట్లు కనపడుతుంది. కాంగ్రెసు-ప్రతిపక్షంవారు బావు బ్రతుకుల సమస్యగానే పోరాడుతున్నారు. ప్రధాని ఇందిరాగాంధీ సభలను భగ్నం చేస్తున్నారు; రాళ్ళు చెప్పులు విసురుతున్నారు; నల్లజెండాలు చూపుతున్నారు. ముఖ్యంగా పదచ్యుతుడైన చిమన్‌భాయ్ పార్టీవాళ్లు ఈ అసభ్యచర్యలకు పాల్పడుతున్నారు.

ఇందిరాగాంధీ ఇటువంటి లాఠాకు దబ్బళ్ళకు బెదిరే మనిషికాదుగదా! ఈ ప్రతికూలాలన్నిటిని ధైర్యంగా ఎదుర్కొంటూ, పిరికిగా ఎన్నికలప్రచారంలో పాల్గొంటూ, ప్రతిపక్షం వారిని చీల్చి చెండాడుతున్నారు; కాంగ్రెసును [illegible] రక్షించుకుంటున్నది.

సాధారణంగా ఎలక్షన్ సభల్లో గలభాలు జరిగితే, అసలు వుపన్యాసించదానికి వీల్లేకపోతే-అది ఆ పార్టీ ఆ నాయకుల ప్రజాప్రతిరేకతకు నిదర్శనంగా భావించడం జరుగుతుంటుంది కాని

### యథార్థవాది

అది పొరపాటు అభిప్రాయమని ఉత్తరప్రదేశ్ ఎన్నికలు రుజువుచేశాయి. అక్కడ కాంగ్రెస్ నాయకులను గలభా పెట్టారు; కొట్టారు; ఐనేమి కాంగ్రెస్ అనిపించారు. కాని అఖరుకు గెల్చింది కాంగ్రెసే! ఒక్క ఉత్తర ప్రదేశ్‌లోనేకాదు; ఏ ఎన్నికలోనైనా ఇటువంటి సంఘట

—తరువాయి 8 వ పేజీలో

# నాటికీ నేటికీ తీరనికోరిక తిక్కనస్మారకచిహ్నస్థాపన

1910 నాటి రెండవ నెల్లూరుజిల్లా కాన్ఫరెన్సులో ఆహ్వాన సంఘాధ్యక్ష, సభాధ్యక్షాది ముఖ్యుల మీదవాద రాజకీయ ప్రసంగాలను గూర్చి గతవారం ముచ్చటించుకున్నాం. ఇక రెండవ రోజు-అక్టోబరు 22 తేదీ-జరిగిన స్థానికసమస్యలపై చర్చలు, తీర్మానాలు వగైరాల్లోకి పోదాం.

### 70 ఏళ్లనాటిమాట
– గోపాలకృష్ణ –

ఎడ్వర్డ్ చక్రవర్తి మరణానికి సంతాపం, జార్జి చక్రవర్తి సింహాసనాధిరూఢులైనందుకు సంతోషం వగైరా తీర్మానాలను న్యాపతి సుబ్బారావుగారే ప్రతిపాదించడం, సభ ఏకగ్రీవంగా ఆమోదించడంతో రెండవరోజు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

విద్యావిషయాలను గురించి కె. ఎ. వీరరాఘవాచార్యులు, నెంటూరు పార్థసారథి అయ్యంగారు, ఎస్. శ్రీరాములు, దుక్కిపాటి వెంకటాచలం పంతులు, ఆసం [illegible] సుబ్బకృష్ణారావు ఐదు తీర్మానాలు ప్రతిపాదించారు. "జనసామాన్యమునకు ప్రథమ తరగతి విద్యను యుచితముగాను నిర్బంధముగాను నేర్పువిషయములో ఆనరబుల్ గోఖలేగారు ఇండియా గవర్న

మెంటు వారికి గడ్డేశిన పద్ధతులను అంగీకరించి నీచవారికొరకును హీనజాతుల వారి కొరకును రాత్రివేళ విద్యనేర్పు పాఠశాలలను, శిల్పాది విద్యలను, కృషి విద్యను నేర్పు పాఠశాలను యేర్పరుప వలసినదిగా సభవారు తీర్మానించింది."


జిల్లాలోని స్థానిక సంఘాలు తమ రాబడిలో విద్యకు తగిన మొత్తం ఖర్చు చెయ్యడంలేదని విమర్శిస్తూ, కావలి, కందుకూరు, గూడూరు, ఆల్లూరు, బుచ్చి, కోవూరు తదితర గ్రామాల్లో 'అసంపూర్ణ మధ్యమ తరగతి పాఠశాలల' (In complete Secondary Schools) ను స్థాపించాలని తీర్మానించారు.

తర్వాత దుక్కిపాటి వెంకటాచలం పంతులు – 'ప్రఖ్యాతిగాంచిన ఆంధ్రకవి తిక్కన సోమయాజిగారి పేరు జ్ఞాపిక (మెమోరియల్) రూపమున శాశ్వతముగ నుండునట్లు చేయవలసినదని, ఈ సభవారు అభిప్రాయపడుచున్నారు' అని ఒక తీర్మానం ప్రతిపాదించారు. బెజవాడ పట్టాభిరామిరెడ్డిగారు, ఎన్. పార్థసారథి అయ్యంగారు ఈ తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించారు. ఒక్కరు తప్ప, అందరూ ఆమోదించారు.

డెబ్బయ్యేళ్ళనాటి ఈ తీర్మానం ఈనాటికీ కార్యరూపానికి రాకపోవడం మన

—తరువాయి 11వ పేజీలో


## ప్రపంచబ్యాంకు పథకంక్రింద ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఈ ట్రాక్టర్లు లభ్యమవుతున్నాయి



మేసి ఫెర్గుసన్ 135 - ప్రపంచంలో ఎక్కువ అమ్మకమౌతున్న ట్రాక్టర్

ప్రపంచంలో అధికంగా కొనబడుతున్న ట్రాక్టరు 'మేసి ఫెర్గుసన్ 135'- మీరుకూడ పొందవచ్చు. బలమైన 45.5 హెచ్. పి. డీసెలు ఇంజను మెరుగపరచబడిన ఫెర్గుసన్ హైడ్రాలిక్ పద్ధతివలన చక్కని కంట్రోలు వున్నది. [illegible] కంట్రోలుకూడ వున్నది. ఇది ట్రాక్టర్ల తయారీలో ఫెర్గుసన్ వ్యవస్థ వచ్చిననాటినుండి గొప్ప పురోగతి. ఆరురకాలుగా ముందుకపోయే గేర్లు రెండురకాలు వెనకకుపోయే గేర్లు వున్నాయి. మీకు ఇంకా ఎక్కువ కావాలంటే రెండింతలు చేసుకోవచ్చు. వివరాలకు మీ ఎమ్. ఎఫ్. టాఫే డీలర్లను కలసకోండి. అమ్మకం తర్వాత అన్నివిధాలా సర్వీసు చేయడానికి తగిన ఉపకరణ సల్లా సన్నాహాలు వారికి వున్నాయి.

TAFE
Tractors and Farm Equipment Limited, Madras

ఇతర వివరములకు:
ఎం. జి. బ్రదర్సు ఫోను: 308
తాగడోట - నెల్లూరు.
బ్రాంచి: నాయుడు బిల్డింగ్సు
చిత్తూరు (ఫోను: 686)

పెట్టే చెయ్యి, అడిగే నోరు

# దగదర్తి-ముంగమూరుకాల్వకు కూడా మోక్షం కల్గించండి!

## -ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

పెట్టేవాడి దగ్గర చెయ్యి చాపుతారు; కనపడునే వాడి చెంతకు ఎవ్వరూపోరు. మన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళ రావు ప్రజల్లో ఎండిపోయిన ఆశలను చిగురింపచేస్తున్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు, ముఖ్యంగా ఇర్రిగేషన్ శాఖలకు ధారాళంగా నిధులు మంజూరు చేస్తున్నారు; కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తున్నారు; ప్రజల్లో చలనం, చైతన్యం కల్గిస్తున్నారు. క్రమంగా ప్రభుత్వం పట్ల వ్యజానురాగాన్ని పెంపొందించుకుంటున్నారు; రాష్ట్రానికి మంచి నాయకత్వం లభించుకుంటున్నారు.

గతవారంలో విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు పర్యటించగా, దాదాపు పదహారు ఇర్రిగేషన్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు; లాంఛనంగా పునాదిరాళ్ళు వేయడంకాదు, పని కొనసాగడానికి కొర్డో గొప్పో నిధులనుకూడా సమకూరుస్తున్నారు. మన కు స్వయంగా తెలుసు - సోమశిల కోసం మనం ఎంతగా ఎన్నివాళ్ళుగా పరితపించామో, తపస్సు చేశామో తెలుసు. అయినా ఒక్క మంత్రికీ, ఒక్క ముఖ్యమంత్రికీ దయకలుగలేదు. ఇప్పుడు వెంగళరావు వల్ల దానికి శాపవిమోచం కలుగ

### జిల్లావార్తలు

తున్నది. గండిపాళెం అన్నారు; ఎప్పుడో వదేళ్ళ క్రితమే ప్రారంభమైన దను కున్నాము కాని అది పొట్టక్రమే అయింది. దానికి వెంగళరావు హయాంలోనే మోక్షం కలుగుతున్నది, కనుపూరుకాల్వ పని జరుగుతూనే వున్నది; పాము చావకుండా, కర్ర విరగకుండా రావణాసురుని కాష్టంవలె సాగుతూనే వున్నది. దానికి వెంగళరావు గారికల్లనే పెద్దమొత్తం కేటాయింపు జరిగింది. ఇట్లా ప్రతివొక్క జిల్లా, ప్రతివొక్క ప్రాంతానికి సంతృప్తి కల్గిస్తున్నారు ముఖ్యమంత్రి. ఈ విధంగా ఆయనది పెట్టెచెయ్యి అయింది; అందుకన్లే ఆశతో అడిగేవాళ్ళు ముందుకువస్తున్నారు.

అందులో ఒకడు దగదర్తి - ముంగమూరు కాల్వ ఆయకట్టుదార్ల సంఘాధ్యక్షుడు శ్రీ కొటపాటి గోపాలరెడ్డి. ఈకాల్వ పని నత్తనడకగానే జరుగుతున్నది. మంత్రులకు, మహానాయకులకు విన్నవించు కోవడమేకాదు, కనపడే చెట్టు పుట్టకూడా

—కొరవ 11 పేజీలో

# మాటకచేరి

## 1971 సెన్సస్ బుక్ - చారిత్రక దృష్టి లోపించినా సమాచారం సమగ్రంగానేవుంది!

ముమ్మటగా మూడేళ్ళ - ఇంకా పైమాటే! - మున్సిమాలిగి ముమ్మతివ్వలు వచ్చి, మనలో ట్లను మరిమరి మురిపించి వాపిరి. '1971 నెల్లూరుజిల్లా సెన్సస్ హ్యాండ్ బుక్' అనే జిల్లా సమగ్ర సమాచార గ్రంథాన్ని ఎట్టకేలకు 1975 మే రెండవవారంలో సకలరాజలాంఛనా యుతంగా వ్యాపింపించింది అం. ప్రభుత్వ - ధన్యోస్మి! ఇప్పటికికూడా పూర్తి ప్రసవంకాలేదు. సాధారణంగా పదేళ్ళకొకసారి వ్యభుత్వం ప్రచురించే ఈ సెన్సస్ బుక్‌ను ఈసారి మూడుముక్కలుగా పగలగొట్టి, వాటిలో రెండింటిని ఒకటిగా అతికించి, ప్రథమభాగంగా ప్రచురించారు. మూడోభాగం పురిటినొప్పులు పడుతోంది; త్వరలో విడుదలచేయనున్నారు.

విడుదలైన మొదటిభాగంలోని రెండు విభాగాలు ఇవి: పార్ట్ ఎ- విలేజ్, టౌన్ డైరెక్టరీ; పార్ట్ బి- విలేజ్, టౌన్ ప్రయిమరీ సెన్సస్ ఆబ్‌స్ట్రాక్ట్, రెండోభాగంగా రాబోయేది!- అడ్మినిస్ట్రేటివ్ స్టాటిస్టిక్స్ రిపోర్టు. ఈ విభజన జరగడం ఇదే తొలిసారి. ప్రచురణ ఆలస్యం కాకుండా వుండేందుకు జిల్లా సెన్సస్ డైరెక్టరేటు అధికారులు తొలిపలుకుల్లో చెప్పుకున్నారు.

జనాభా సేకరణలోని కష్టనిష్టూరాలను, మారుమూల గ్రామాల్లో దారితెలియని పల్లెగొందల్లో సమాచార సేకరణ చెయ్యడంలోని సవాలక్ష ఇబ్బందులను, అందుగ్గాను నియమింపబడిన ఉద్యోగుల్లోని సహజంగావుండే నిరాసక్తత, నిర్ల

—కొరవ 7 వ పేజీలో



మల్లెమాల సుందరరామరెడ్డి కుమార్తె భార్గవి (ఎం. ఎ), నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి కుమారుడు రవీంద్రనాథరెడ్డి ఎం. ఎ. వీరివివాహం గత 27 తేది మద్రాసులో జరిగింది.

# పెండ్లిండ్లు

### ధనెంకుల

సూర్యచంద్రులు గతి తప్పినా, తన మార్గం తప్పని రాజకీయవాది, తనకోసం ఏ త్యాగమైనాచేసే పదిమంది అనుచరులు అభిమానులు కలిగిన మాజీ ఉదయగిరి ఎం. ఎల్. ఎ -మకరాము; 'విజయ భేరి' పత్రిక వ్యవస్థాపకుడు శ్రీ ధనెంకుల నరసింహం, తనకుమార్తె, బి. ఎ. పట్టభద్రురాలు సుశీలను; ఇందుకూరుపేట శ్రీ మక్కెన చంద్రమౌళీశ్వరప్రసాద్ కుమారుడు ఆయుష్మంతుడు మురళీకృష్ణప్రసాద్ బి. ఎ. కి యిచ్చి 21 తేది శ్రీ పాండురంగ అన్నదాన సమాజంలో వివాహం చేశారు.

అదేదినం, అదేముహూర్తం! మద్రాసు అబ్జర్వేటరీలోనో, రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో జరగాల్సిన వివాహమని పించింది!

### చంద్రశేఖర్ - సరస్వతి

వైద్యవృత్తి పుణ్యవృత్తి అని భావించే దయార్ద్రహృదయుడు, సదాచార సంపన్నుడు, వ్యక్తిగతంగా 'జమీన్‌రైతు' కుటుంబానికి ఆప్తుడు, విశుద్ధ వర్తనుడు డాక్టరు కొండూరు రామకృష్ణమూర్తి తన కుమారుడు, ఎం. ఇ. పట్టభద్రుడు చంద్రశేఖర్‌కు; తనదౌహిత్రి, రావలి సీనియర్ న్యాయవాది శ్రీ ఎం. వెంకటనారాయణయ్య మనుమరాలు, అంజీ ఒంగోలు గవర్నమెంటు ప్లీడరు, స్నేహశీలి శ్రీ ఎం. బాల సుబ్రహ్మణ్యంకు మార్తె సౌభాగ్యవతి అనంత సరస్వతితో 23 తేది ఆర్యవైశ్య కళ్యాణ నిలయంలో వివాహం జరిపారు.

హాట్టపొడిస్తే అక్షరంరాని నవయువకులు ఫుల్‌సూట్‌లో పెండ్లి కుమారులుగా తయారవుతున్న ఈ రోజుల్లో, విద్యాధికులైన ఈ వధూవరులు శాస్త్రసాంప్రదాయ బద్ధులుగావడం విశేషమే. అందుకు వారిని మేము అభినందిస్తున్నాము.

### జంట పెళ్ళిళ్ళు

ప్రాచీత్యం వచ్చినా 'బాలకవి' అని నమ్రంగా వ్రాసుకునే ఐచ్ఛి సమీపం అనకపాళెంవాసి, సౌమ్యరాసి శ్రీ వాకాటి పెంచలరెడ్డి కుమారులు శివకుమార్, అశోకకుమార్‌లకు వరుసగా అల్లూరు శ్రీ ఎన్. వెంకారెడ్డి తనయ పద్మసేన, గంగపట్నం శ్రీ శేటూరు చెంచురామరెడ్డి


—కొరవ 11వ పేజీలో


ప్రపంచ బ్యాంకు పథకంక్రింద ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఈ ట్రాక్టర్లు లభ్యమవుతున్నాయి

IMT 533

ఈ ట్రాక్టరు భారత రైతాంగం అభిమానించే ఎం. ఎఫ్. 1035 వంటిదే!

తొలుత యుగోస్లావియాలో మేసి ఫెర్గుసన్ లైసెన్సుతో తయారుచేయబడిన ఐ. యం. టి 533 ట్రాక్టరు ప్రపంచబ్యాంకు పథకంక్రింద మీరు పొందవచ్చును. ఇది ఇండియాలో తయారవుతున్న మేసి ఫెర్గుసన్ 1035 వంటిదే. దీనినే భారత కృషీవలులు తొలి యెన్నిక చేస్తున్నారని ఖ్యాతివచ్చింది. ఐ. యం. టి. 533 ట్రాక్టరు మనదేశపు పరిస్థితులకు తగివున్నది. దానికి పెర్కిన్స్ నమూనా మూడుసిలిండర్ల డీసలు ఇంజను వుండి 35 హార్సు పవరు (2000 ఆర్. పి. యం) కలిగియున్నది. అద్వితీయమైన హైడ్రాలిక్ సిస్టం యీ ట్రాక్టరును సమర్థవంతమైనదిగా చేయును. పటిష్టమైన వ్యవసాయిక యంత్రముగా రూపొందించబడింది. ఐ. యం. టి. 533 కు ఎం. ఎఫ్. 1035 కు వున్న అన్నిహంగులూ వున్నాయి. ఈ రెండు ట్రాక్టర్ల భాగాలు ఒకదానికి ఒకటి దానికిసరిపడతాయి.


TAFE

ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్

పోస్టుబాక్సు నెం. 3302, మద్రాసు.

ఇతర వివరములకు

ఎం. జి. బ్రదర్సు, ఫోన్ : 306

పొగతోట – నెల్లూరు.

బ్రాంచి : నాయుడు బిల్డింగ్స్

చిత్తూరు (ఫోన్ : 686)

# నెల్లూరు చుట్టుపట్ల

## విహర్మకుడు

### ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, ఇరిగేషన్ మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడుగార్ల కార్యక్రమం:

3-6-75

ఉ. 9 గంటలకు మద్రాసు నుండి సూళ్ళూరుపేట చేరతారు, సమితి సమావేశంలో పాల్గొంటారు. (సమితివాళ్ళ నోటీసుమాత్రం 11 గంటలకని వచ్చింది); 10 గం. షార్ ప్రాజెక్టు సందర్శనం; సా. 4 గం. గూడూరు టౌనుహాలుకు శంకుస్థాపన, తర్వాత సమితి; 5-30 నెల్లూరు, 6-10 జి. ప. సమావేశం, 7 గం. అండర్ గ్రౌండ్ డ్రైయినేజి ప్రారంభోత్సవం, బహిరంగసభ; రాత్రి మకాం.

4-6-75

ఉ. 10 గంటలకు గండిపాళెం శంకుస్థాపన; 12-30 గం. ఆత్మకూరు సమితి మీటింగు; భోజనం, విశ్రాంతి; సా. 5 గం. సోమశిల శంకుస్థాపన; రాత్రి 9 నెల్లూరు–తిరుపతి ప్రయాణం.

ఇది అధికారిక కార్యక్రమం. కాని స్థానికంగా కొన్ని కార్యక్రమాలు తయారైనట్లున్నాయి. 3 తేది సాయంత్రం గూడూరు నెల్లూరు మధ్య మూడు కార్యక్రమాలు– మనుబోలులో కండ్లేటి రైతుల సభ, ఇప్పుడున్న గేటువద్ద కనుపూరుకాల్వ నెం. 1 సభ, వెంకటాచలంలో కనుపూరుకాల్వ నెం. 2 సభ. మొదటి రెండూ జిల్లా కాంగ్రెస్ వర్గానిది; మూడవది వెంకటాచలవతిది; అంటే టి. వ. వర్గానిది. అందరికీ కావలసిన కనుపూరుకాల్వ రెండుపాయలుగా చీలడం ఏంబాగుంది?

అనధికారికంగా ఇంకేమేమి కార్యక్రమాలున్నాయో తెలియదు. తెలిపేవాళ్ళులేరు.

మైనర్ ఇరిగేషన్ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ముఖ్యమంత్రితోటి వుంటారు. స్పీకరు శ్రీ దశరథరామరెడ్డి ముఖ్యమంత్రిని అనుసరిస్తారో లేదోకాని, గండిపాళెం, సోమశిల కార్యక్రమాల్లో మాత్రం పాల్గొంటారు.

### చక్కెర డీలర్లు స్టే తెచ్చుకున్నారు!

నెల్లూరు చక్కెర డీలర్లు 72 మంది హైకోర్టు కెక్కారు! మొదట రిట్ పిటిషన్‌ను జస్టిస్ శ్రీ చిన్నపరెడ్డి త్రోసివేశారు తర్వాత న్యాయమూర్తి శ్రీ గంగాధరరావు ఒక స్టే ఉను అనుమతిస్తూ, విచారణకు జూన్ 9 తేదికి వాయిదావేస్తూ, ఈ పిటిషన్ పరిష్కారమయ్యేవరకు ఈ డీలర్లకు చక్కెర వగైరా కోటాలు మంజూరు చేయవలసిందిగా ఉత్తరువు చేశారు. అలాట్‌మెంటు రద్దుచేయడానికి ముందు డి ఆర్ ఓ ఎట్టి నోటీసు యివ్వకుండా నిరంకుశంగా వ్యవహరించాడని, నెల్లూరు డీలర్ల విషయంలో మాత్రం ఈ చర్యకు పూనుకోవడం డి. ఆర్. ఓ. భేదదృష్టికి నిదర్శనమని డీలర్ల తరపున ఆరోపింపబడింది.

న్యాయవాదులు శ్రీ సన్నపరెడ్డి దశరథరామరెడ్డి, శ్రీ సన్నపరెడ్డి అశోక్ ఈ పిటిషన్ దాఖలు చేశారు.

### లారీదోపిడి-హత్యలు!

నెల్లూరు వ్యాపారి ఆవుల సుబ్బారావు లారీ–ఎ. పి. ఎన్. 7954 – మార్చి 29 తేది మాచెర్లనుండి సిమెంట్ లోడ్‌తో హైదరాబాదు వెళ్తుండగా, మల్లేపల్లి జంక్షన్‌వద్ద ముగ్గురు ఎక్కాయింది. డ్రయివరు జార్జిని, క్లీనరు వెంకటసుబ్బయ్యను హత్యచేసి, లారీ తోలుకొని వెళ్ళారట. ఆ లోడ్ దేర్పించేసి, మళ్ళీ దీనిని కొని కడవకర్నూలులో అమ్మి, లారీని బెంగుళూరుకు చేర్చారట అక్కడ లారీని మసుంగొట్టబోతుంటే, ఎవరో అనుమానం మీద పోలీసుకు రిపోర్టిచ్చారట.

ఆ దోపిడిగాళ్ళు ముగ్గురూ నెల్లూరు వాళ్ళేనట వాళ్ళపేర్లు: రంగారెడ్డి, రమణారెడ్డి, కృష్ణమూర్తి వాళ్ళలో కృష్ణమూర్తిని మాత్రం అరెస్టు చేశారట. అతను నెల్లూరు ఐ. టి ఐ. లో కొంతకాలం ఇన్స్‌పెక్టరుగా పనిచేశాడట.

హతుల్లో జార్జి శవం మాత్రం దొరికిందట. లారీ ఇబ్రహీంపట్నం పోలీసు స్వాధీనమైంది. పూర్తి వివరాలింకా బయట పడలేదు.

### వెయ్యి నల్లపశువులు చచ్చాయి!

జిల్లాలో నీటికరువు తీవ్రంగావుంది; చెరువులు, గుంటలు గిట్టలు ఎండిపోయాయట. రిజర్వాయరునుండి నీళ్ళమళ్ళిస్తా మనుకున్నట్లుకూడాలేదు. ఉరదనీళ్ళ, అక్కకైనా నీళ్ళు త్రాగేందుకైనాలేవేమో, పొదలకూరగంటో లక్కెల వగైరా వల్లాల వుల వెయ్యికి పైగా చచ్చాయట

కలెక్టరుగారూ! మీరు వెంటనేపోయి స్వయంగా విచారించి, జిల్లాలు పశుసంతతిని కాపాడేట్లు చూడాలి!

### పాలధర : సవరణ

మిల్క్‌ప్రాజెక్టువారి పాలధర 21-5-75 నుండి రూ 1-90 కి పెంచబడినట్లు గత వారం వ్రాశాము. ఆ పెరుగుదల గూడూరు, నాయుడుపేట, సూళ్ళూరుపేట, శ్రీహరికోట టవున్లకే వర్తిస్తుందట. నెల్లూరుకు మాత్రం పాత రూ 1-80 రేటట ఈ సవరణను పాఠకులు గమనించాలి.

### "పరీక్షలు-కాపీలు"

గతవారం ఈ వార్తలో డి.ఇ.ఓ.గారు కావలి ప్రాంతాల్లోని జూనియర్ కాలేజిల దాయంకు పోలేదు, పోలేదు అన్నాము.

ఇందులో మేము సవరించుకోవలసిన, వివరించుకోవలసిన అంశాలున్నాయి. డి.ఇ.ఓ.గారు ఒక్క ఉదయగిరి తప్ప, తక్కిన అన్ని కాలేజిలు సందర్శించారు. అల్లూరులైతే మూడుసార్లు తగిలారు; వదిమందిని కాపీలు డీబార్‌చేశారు. అందువల్ల పోలేదు అనేమాట పొరపాటు. ఇక పోలేదు అనడంలో మా వుద్దేశ్యం– ఆ కాలేజిల్లో కాపీలు అంత బరితెగింది జరుగుతున్నాయనేదేగాని, డి.ఇ.ఓ. వెంకటసుబ్బారెడ్డి పిరికివాడనికాదు. ఆయన గడుసువాడని, మొండివాడని, పరిపాలనలో గట్టివాడు, నిర్మొగమోటి అనే సదభిప్రాయం మాకు వుంది.

### స్పిన్నింగ్ మిల్లు కాలనీలో హత్య!

దర్గామిట్టలోని స్పిన్నింగ్ మిల్లు కాలనీలో 23 తేది రాత్రి ఐ. ఎన్. టి యు సి., సి. ఐ. టి. యు. కార్మిక సంఘాల మధ్య జరిగిన పోరాటపోరాటంలో సి. ఐ. టి. యు. కు చెందిన కె. రామయ్య (50) అనే దినకూలీ దావుదెబ్బలు తిని, మర్నాడు ఉదయం హాస్పిటల్లో మరణించాడు.

ఇటీవల కొత్తగా కొంతమంది కార్మికులు ఐ. ఎన్. టి. యు సి. లో చేరారట. అప్పట్నుంచీ రెండు సంఘాల మధ్య వైషమ్యాలు పెరిగినట్లున్నాయి. ఆ రాత్రి ఏదో సాకుతో ఘర్షణ ప్రారంభమై, ఉధృతమై, కడకు ఆ నిమిషమ్ముతో స్వైరవిహారం చేయుట జరిగిందా! రామయ్య కాలనీ వాసికాదు. కాలనీలోని స్నేహితుడింటికి వెళ్ళి, వెలుపల పడుకొని వుండినాడట. ఈ కొట్లాటతో అతనికి ప్రత్యక్ష సంబంధం వున్నట్లులేదు. పాపం- అన్యాయంగా, అమానుషంగా ఆ దారుణమారణ ఘర్షణకు బలై పోయినట్లున్నాడు!

ఐ. ఎన్. టి. యు సి. కి చెందిన 11 మంది కార్మికులను పోలీసు అరెస్టుచేసి, కోర్టులో హాజరు పరచింది. కొట్లాటకు సంబంధించి, రెండు సంఘాలమీదా కేసులు పెట్టి, కొందర్ని అరెస్టు చేశారట.

కార్మిక సంఘాల ఐక్యం కార్మిక శ్రేయస్సు అయితే మంచిదే. కానీ మన సంఘాలు రాజకీయ పార్టీలకోసం తయారవుతున్నాయి; అందుకోసం హింసాయుత ధోరణులు వలవర్చుకుంటున్నాయి; వాటిలో కార్మిక సంక్షేమంకంటే, రాజకీయ వైషమ్యాలకే ప్రాధాన్యంగావుంది. కార్మికుల ప్రాణాలతో రాజకీయాలు నెరపే దశకు కార్మికసంఘాలు వచ్చాయంటే, ఇక ఏమనుకోవాలి? ఈ పార్టీల పోట్లాటలో ఒక నిరుపేద హతుడయ్యాడే; దిక్కులేని అతని కుటుంబాన్ని ఈ సంఘాలు ఆదుకుంటాయా చెప్పండి!




భారతదేశములో
ఎక్కువగ తయారగుచు, పనిచేయుచున్న

## ఇంటర్నేషనల్

B-275, 35 H. P.

## ట్రాక్టర్లు

యిప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచ బ్యాంకు పథకంద్వారా లభ్యమవుతున్నాయి!

★

యింటర్నేషనల్ బి-275 ట్రాక్టరు 35 హార్సు పవరు, ఆటోమేటిక్ డ్రాఫ్టు మరియు పొజిషన్ కంట్రోలు, 4 సిలెండర్లు, 8 ఫార్వర్డ్ మరియు 2 రివర్సు గేరులు, డీలక్సు సీటు, డిస్కుబ్రేకులు, డిఫరెన్షియల్ లాకు-ట్రాన్స్‌మిషన్, P. T. O. మరియు 3 పాయింట్లు లింకేజ్‌తో యిప్పుడు లభ్యమవుచున్నది,

మిగత వివరములకు సంప్రదించండి

## బాలాజి ఏజన్సీస్ అండ్ ఇండస్ట్రీస్

ఆఫీసు 1049 —ఫోన్— రెసిడెన్సు 765

ఉయ్యాలకాలువరోడ్డు – 15/529 R. R. స్ట్రీట్ నెల్లూరు – 524001

## హైదరాబాదులేఖ

(మొదటిపేజీకొరవ)

ఫలితంగా తన పరిస్థితి విషమిస్తుందని అర్థంకాక మధనపడుతున్నాడు. తప్పు టముగువేస్తే మళ్ళీ నర్సారావుపేట చేరాల్సి వస్తుందనే భయం ఉంది. అందుకే మౌనంగా ఉన్నాడు - వెల్లడించాలని ఉన్నా గాయాలు అవుతాయేమోనని జంకుతున్నాడు. అంతేకాదు; పి. వి. తనతో చేయించిన ఈ నాటకం ఎప్పుడో ప్రారంభమయేది. పి. వి. కి మన పాలేరున్నా పెద్దదృష్టిలో బుద్ధిమంతు డనిపించుకోవాలనే తహతహలేక చేయి దాటకుండా వున్నాడు. ప్రస్తుతానికి [illegible] వర్గం [illegible] రెడ్డి [illegible] రాష్ట్రంలో అధికారం పొందాలని ఎత్తులు వేస్తున్నారు; "గోష్ఠి" పెట్టిన తప్పు గర్భాంతరం లేకపోతున్నది.

[illegible] జిల్లాపరిషత్తు ఛైర్మన్ ఎన్నిక వ్యవహారం ముఖ్యమంత్రిగా, ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షుడు తీసుకోవలసిన కెప్పుడు [illegible] వున్నారు. అగ్నిపర్వతం ఎప్పుడు బ్రద్దలవుతుందో మాత్రం తెలియదు. అందు చేత అసమ్మతివర్గం పెట్టిన అబందాలు [illegible]. పైగా అవసరమయితే వరి [illegible] వెంట దారి [illegible] ప్లాను వేస్తామన్నాడు ముఖ్యమంత్రి. [illegible] ప్రాంతీయ ఆందోళనలో [illegible] పాత్ర [illegible] తెలుసు గదా. అందుకని ఈ రామబాణం బాగా [illegible] తెలుసు.

[illegible] అసమ్మతివర్గీయులు వీలైన [illegible] మాత్రమే [illegible] ముఖ్య మంత్రి దౌత్యంగా వారి ప్లాన్ లు [illegible] ప్రయత్నిస్తున్నారు. అందుకే ఇతర రాష్ట్రాలవలె కాకుండా మన రాష్ట్రంలో అసమ్మతివర్గం ఒక స్వరూపంతో బయటపడటంలేదు.

— —

## మేము-మీరు

(2వపేజీకొరవ)

నాస్తికత్వం — [illegible], తమంత తప్పుగనో 'భ్రమత' అని ఆర్యభటుని శ్లోకమును ఉదహరించి యున్నారు.

[illegible] బాహ్యములు ఆభ్యంతరములు నగు అనేక సాక్ష్యములనుబట్టి 'ఆర్యభటు' అనియే సరియైనదని తోచుచున్నది. భట్ట శబ్దము పాండిత్య సూచకముగాగా, భట శబ్దము శౌర్యమునకు సూచకము అయి నను, పండితులకును సుభట ఉద్భట మొదలగు నామములు గలవుకదా!

— కె. ఎస్. రామానుజాచార్యులు
నెల్లూరు

— —

## ఇల్లు అమ్మబడును

నెల్లూరు దండాయుధపురములో నా తాలూకు అధునాతన సౌకర్యములతో కూడిన షుమారు 6½ అంకణముల జాగాలో 40 అంకణముల కట్టుబడి. రెండంతస్థుల మేడ.

పి. యస్. రామకృష్ణన్
దండాయుధపురం - నెల్లూరు.

---

In the Court of the Prl. District Munsiff of Chittoor.

O. E. P. No. 550 of 1974
O. S. No. 716 of 1972

Between—
Kotrakona Sreeramulu Naidu. —Decree Holder.
And—
Shaik Basheer Saheb and others —Judgement Debtors

—Auction Notice—

The undermentioned immoveable property as per the schedule given below will be sold in Public Auction between 11 a. m and 5 p. m. on 30—6—1975 at the premises of the above said Court. The intending bidders may ascertain about the terms and conditions of sale either in the above Court or in the Office of the Decree-Holder's Advocate, Chittoor.

—Schedule—

In Chittoor District, Chittoor Sub-District, Chittoor Taluk, Bangarupalem Sub-Taluk, Bangarupalayam Panchayat Area No. 170, Gollapalle Village under the Ayacut of Veerappa Nayani Tank South of Tippaiah's land, North of Mangala krishnaiahs land. West of Gunta and Subbaiah's land. East of Nunem Venkatamma's land. Within these boundaries. Wet Survey No 30/6 extent Acres 0-73 cents or 0-294 Hectares, assessment Rs. 7-38 p. Whole share in the above-land with 2/3rd share in the Kalluta Dhattu Bhavi in Survey No. 30/5 with fruit trees, with mamool Kalava in the above lands. Approximate Value Rs 4500

—C. P. Vasantharajan,
Advocate for D. Hrs.
Chittoor.

---

## ప్రకటన

శ్రీ ప్రసన్న విశ్వేశ్వరస్వామివారి దేవస్థానం, మైపాడు గ్రామము నెల్లూరు తాలూకా.

### మెట్ట, మాగాణి భూములు లీజుకు యివ్వబడును

సదరు దేవస్థానమునకు సంబంధించిన గంగపట్నం ఏరియా కాలవమూలశంభ్రిగ అను ప్రదేశంలో ఎ 172-48 ట్లు మాగాణి ఎ 288-27 ట్లు మెట్టభూమిని 1975-76 సంవత్సరము అనగా 1384 ఫసలీనుండి ఆరుసంవత్సరములకు బహిరంగ వేలంలో 5-6-75 తేది ఉదయం 9 గంటలకు గంగపట్నం గ్రామచావడి వద్ద కౌలుకు వేలం జరుగును. మాగాణిభూమి ఎ 5-00 నుండి ఎ 8-00 వరకు, బిట్ గాను, మెట్ట భూమి ఎ 10-00 నుండి ఎ 15-00 ల వరకు బిట్లుగా విభజించి వేలంవేయబడును. పాటదలచినవారు బిట్ ఒకటింటికి రూ. 1000/- లు ప్రథమ ధరావత్తుగా చెల్లించి పాటలో పాల్గొనవలయును. తది తర వివరములు సదరు దేవస్థానము ఆఫీసు మైపాడు గ్రామములో తెలుసుకొన వచ్చును.

సం|| ఏ. ఎల్. నరసింహయ్య
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

---

'గుంటూరు ప్రిన్సిపల్ సబ్ కోర్టులో'
ఓ. పి. నెం. 29/75

కూరపాటి వెంకటసీతారామమ్మ-పిటీషనరు
కూరపాటి రామలింగేశ్వరరావు-
—రెస్పాండెంటు.

[illegible] గ్రామం తాలూకు డి. నెం. 5-78 లో మైనరు సత్యశ్రీనివాసరావు యొక్క వాటాలు 1/2 వంతు ఎ 2-69 సెంట్లను అమ్ముటకు పర్మిషను కోరుచూ తల్లియగు పిటీషనరు యీ కోర్టులో పిటీషను దాఖలు చేసియున్నారు గాన ఆక్షేపణ లున్నయెడల తే 19-6-75 ది ఉదయం 11 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరయి తెల్పుకోవలసినది.

—[illegible] నరసింహారావు,
పిటీషనరు తరపు ఆడ్వకేటు

---

## శ్రీ వెంకటేశ్వర ఫైనాన్సు కార్పోరేషన్

బుచ్చిరెడ్డిపాళెం - నెల్లూరుజిల్లా
26. 5. 75 వ తేది

### 14 వ డ్రా ఫలితములు

ఒక్కొక్కటికి రూ 216 చొప్పున

330 వప్పేటి వెంకటసుబ్బమ్మ-బుచ్చిరెడ్డిపాళెం
503 ముదిగాల పోలేరమ్మ - నెల్లూరు
861 గుత్తికొండ మంగమ్మ-బుచ్చిరెడ్డిపాళెం
39 దండె [illegible] - [illegible]పేట
887 సాంద్ర [illegible] - కోవూరు

---

ఆద్యంతరహితుడు మల్లికార్జునస్వామి, కామితార్థప్రదాయిని కామాక్షితాయి

# బ్రహ్మోత్సవములు - జన్నవాడ

## 30-5-75 నుండి 9-6-75 వరకు

నవ్యకళాభారతి ప్రిన్సిపాల్ నాట్యాచార్య శ్రీ కనకాచారి శిష్యురాండ్రు బేబి పొన్నికంటి శారద అండ్ పార్టీ గుంటూరువారిచే
5-6-75 గురువారం రాత్రి 9 గంటలకు శాస్త్రీయ భరతనాట్య ప్రదర్శన యేర్పాటు చేయబడింది.

**6-6-75** శుక్రవారం రాత్రి **వెండి నందిసేవ**

రాత్రి 10 గంటలకు విజయభారతి కళాసమితి గుంటూరువారి పల్నాటియుద్ధం నాటకం.

**7-6-75** శనివారం ఉదయం **రథోత్సవం**

రాత్రి 10 గంటలకు బాలాత్రిపురసుందరి నాట్యమండలి (తణుకు) వారి కురుక్షేత్రము.

**8-6-75** ఆదివారం ఉదయం **కళ్యాణం** సాయంత్రం **తెప్పఉత్సవం**

రాత్రి 10 గంటలకు శ్రీకృష్ణ నాట్యమండలివారి శ్రీ రామాంజనేయ యుద్ధము.

(గమనిక:- నెల్లూరు, కోవూరు తాలూకాల్లోని అన్ని బస్‌రూట్లలో బ్రహ్మోత్సవ సందర్భంగా ఆర్. టి. సి. వారు జన్నవాడ యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడుపుతారు.)

— ధర్మకర్తల మండలి —

శ్రీ మేనకూరు బాలకృష్ణారెడ్డి ఛైర్మన్.
శ్రీ ఏ. జయరామరెడ్డి కార్యనిర్వహణాధికారి.

— సభ్యులు —

శ్రీ ఓరేపల్లి వెంకటసుబ్బయ్య,
శ్రీ కాటంరెడ్డి వెంకట్రామరెడ్డి,
శ్రీమతి రేబాల దమయంతిదేవి,
శ్రీ చింతలపల్లి వెంకటకృష్ణారెడ్డి.
శ్రీ డాక్టర్ జె. శంకరరావు,
శ్రీ దువ్వూరు చంద్రశేఖరరెడ్డి.

Edited Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparaluvari Street, Nellore A. P.